మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :280 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 11-03-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## సందర్భం వస్తే ఆమరణ దీక్ష చేస్తా...



తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలతో దాడి చేశారు. కేసీఆర్‌ను ఓడించి.. సీఎం కుర్చీలో నుంచి దింపింది తానే అన్నారు రేవంత్. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండు సున్నా వచ్చిందంటే కారణం తానేనని కేటీఆర్ గుర్తించాలని చెప్పారు రేవంత్‌రెడ్డి. స్టేటస్ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు.. అసలు కేటీఆర్ ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు? అని ప్రశ్నించారు. అధికారం పోయిందనే అక్కసుతో కేటీఆర్ మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ది అసెంబ్లీకి వచ్చే స్థాయి కాదన్నారు రేవంత్.క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరు. కేసులకు భయపడితే క్రైమ్ చేయరు. అందుకే కేటీఆర్ భయపడను అంటున్నారంటూ రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేటీఆర్ గురించి మాట్లాడడం కూడా అనవసరం అంటూ ఎద్దేవా చేశారు సీఎం రేవంత్.

ఇక కిషన్‌రెడ్డిపైనా రేవంత్‌రెడ్డి విమర్శలు చేశారు. కిషన్‌రెడ్డి నేనే మెట్రో తెచ్చానంటున్నారు.. కిషన్‌రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుంది? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణకు కిషన్‌రెడ్డి నిధులుతెస్తే సన్మానం చేస్తానని చెప్పారు. కనీసం అఖిలపక్ష భేటీకి కిషన్‌రెడ్డి రాలేదని రేవంత్ విమర్శించారు. కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి నిధులు తెస్తే వద్దంటామా..? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రింగ్ రోడ్డు అంటే రింగ్ ఉండాలి కదా.. మరి సగం ఇచ్చి రింగ్ అని ఎలా అంటారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర సమస్యలపై ఉమ్మడి పోరాటం కోసం అఖిల పక్షం పెడితే బీజేపీ వాళ్లు రాలేదు.. కేసీఆర్ ఏమైనా అంటారనే కిషన్ రెడ్డి ఆ సమావేశానికి రాలేదేమో అని సీఎం రేవంత్ అన్నారు.అన్ని రాష్ట్రాలను బీజేపీ సమానంగా చూడటం లేదని సీఎం రేవంత్ ఆరోపించారు. బుల్లెట్ ట్రైన్ గుజరాత్ ఇచ్చారు.. తెలంగాణ ఎందుకు ఇవ్వడం లేదని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ కడుతున్న పన్నులు ఎంత .. తిరిగి కేంద్రం కేటాయించిన నిధులు ఎంత..? చర్చకు వస్తానంటే సీఎంగా తాను, భట్టి చర్చకు రావడానికి సిద్ధమని కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 99 సార్లయినా ఢిల్లీ వెళ్తానని చెప్పారు. తాను ఢిల్లీకి వెళ్లడం వల్లనే హైదరాబాద్‌లో అభివృద్ధి కావాల్సిన క్లియరెన్స్ వచ్చిందని రేవంత్ చెప్పారు. పట్టభద్రుల ఎన్నికల్లో అసలు పోటీ చేయకుండా తప్పించుకున్నది బీఆర్ఎస్ కాదా..? అని రేవంత్ ప్రశ్నించారు. హరీశ్ రావు లాంటి వాళ్ళు దొంగ దెబ్బ తీశారని సీఎం చిట్‌చాట్‌లో కామెంట్ చేశారు. మందకృష్ణ మాటలు%ఔ% బీజేపీ మాటలుగా కొట్టిపడేశారు. ఏపీలో అసలు వర్గీకరణే మొదలుకాలేదని తిప్పికొట్టారు. గతంలోనే %ూాదీజ% పూర్తిచేసి ఉంటే ప్రమాదం జరిగేదికాదు.. చావులను కూడా రాజకీయాలకు వాడుకుంటున్నారని రేవంత్ విమర్శించారు.

## కాంగ్రెస్‌లో ప్రక్షాళన ఇకనైనా జరిగేనా..? రాహుల్ గాంధీ వ్యాఖ్యల మర్మమేంటి..



"నాతో వచ్చేదెవరు.. యుద్ధం చేసేదెవరు?" అంటూ బాహుబలి సినిమాలో ఓటమి నైరాశ్యంలో ఉన్న సైన్యానికి ధైర్యం చెప్పి కార్యోన్ముఖులను చేసిన సైన్యాధ్యక్షుడి (ప్రభాస్) డైలాగ్ అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పరిస్థితి అలాగే ఉంది. ఓవైపు ప్రత్యర్థి భారతీయ జనతా పార్టీ (%దీజీూ%) ముప్పేట దాడి చేస్తోంది. కాంగ్రెస్ చేతిలో ఉన్న ఒక్కొక్క రాష్ట్రాన్ని కైవసం చేసుకుంటూ ముందుకెళ్తోంది. వరుసపెట్టి ఎన్నికల్లో గెలుపొందుతూ దూసుకెళ్తోంది. చాణక్యుడి రాజనీతితో పాటు అన్ని రకాల యుద్ధతంత్రాలను అమలు చేస్తూ గెలుపే పరమావధిగా ఆ పార్టీలో ప్రతి ఒక్కరూ కలసికట్టుగా శ్రమిస్తున్నారు. కానీ అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి కాంగ్రెస్‌లో నెలకొంది. నేతలకు స్వార్థ ప్రయోజనాలు, పదవులు, తమ గెలుపు తప్ప పార్టీ గెలుపు ముఖ్యం కాదు. కొందరైతే ఉండేది ఇక్కడ (కాంగ్రెస్‌లో), పనిచేసేది మరో పార్టీ కోసం అన్నట్టుగా ఉన్నారు. ప్రత్యర్థి పార్టీలు ఇచ్చే తాయిలాలకు లొంగిపోయి సొంత పార్టీ ప్రయోజనాలను తాకట్టు పెట్టేస్తున్నారు. ఈ విషయం గ్రహించిన రాహుల్ గాంధీ.. పార్టీని సమూలంగా ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం చేపట్టిన రెండ్రోజుల కసరత్తులో ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.కాంగ్రెస్ పార్టీలో నెలకున్న పరిస్థితులపై అవగాహన పెంచుకున్న రాహుల్ గాంధీ గుజరాత్ పర్యటనలో కుండబద్దలు కొట్టినట్టు మాట్లాడారు. కాంగ్రెస్‌లో ఉంటూ బీజేపీ కోసం పనిచేస్తున్న నేతలు, కార్యకర్తలను గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. "గుజరాత్‌లో మా పార్టీలో రెండు రకాల కార్యకర్తలు ఉన్నారు. మొదటి రకం నిజాయితీగా పార్టీ కోసం శ్రమిస్తూ ప్రజలతో మమేకమై ఉన్నారు. రెండో రకం ప్రజలకు దూరంగా బీజేపీకి దగ్గరగా ఉన్నారు. ఆ పార్టీకి బీ-టీమ్‌గా పనిచేస్తున్నారు" అంటూ ఫైర్ అయ్యారు. గుజరాత్‌లో మూడు దశాబ్దాలుగా అధికారం అందుకోలేకపోవడానికి ఈ కోవర్టులే కారణమంటూ నిందించారు.

2లో

## శ్రీ చైతన్య విద్యాసంస్థలపై ఐటీ దాడులు.

హైదరాబాద్: దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్యాలయాలపై ఐటీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తూ పన్నులు చెల్లించకుండా ఎగవేస్తున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సోదాలు చేపట్టారు. హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, ముంబై సహా పలు ప్రాంతాల్లోని శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్పొరేట్ కార్యాలయాలపై ఒక్కసారిగా దాడులు చేపట్టారు. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తూ రిసీట్ ఇవ్వకుండా పెద్దఎత్తున ట్యాక్స్ ఎగ్గొడుతున్నట్లు సోదాల్లో అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. ముందుగా హైదరాబాద్




మాదాపూర్?లోని ప్రధాన కార్యాలయంలో సోదాలు నిర్వహించిన అధికారులు అక్రమ లావాదేవీలు గుర్తించినట్లు సమాచారం. అనంతరం వరసగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో, అలాగే దేశవ్యాప్తంగా ఉన్న శ్రీచైతన్య కార్పొరేట్ కార్యాలయాలపై దాడులు చేశారు. ఈ సోదాల్లోనూ పెద్దమొత్తంలో అక్రమ లావాదేవీలు గుర్తించినట్లు తెలుస్తోంది. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి నేరుగా నగదు తీసుకునేందుకు ఒక సాఫ్ట్వేర్.. అలాగే ప్రభుత్వానికి కట్టే ట్యాక్స్ కోసం మరో సాఫ్ట్వేర్ ఏర్పాటు చేసుకున్నట్లు ఐటీ అధికారులు నిర్ధారించారు.

2లో

## మేము అప్పుడే ప్రపోస్ చేశాం..



హైదరాబాద్, మార్చి 10: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ (%ణఖంశీయబ వాతీఖజఖఅ%) సోమవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్ , హరీష్ రావు పాల్గొన్నారు. అనంతరం కేటీఆర్ (%ఖీశీతీఎవతీ వీఱఅఱరవతీ ఖ=%) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. దాసోజు శ్రవణ్‌ను గతంలోనే టీఆర్ఎస్ ప్రతిపాదించిందని.. 2023లో అప్పుడు బీజేపీ ఆపిందన్నారు. ఆయన గతంలో టీఆర్‌ను వీడకపోతే ఎప్పుడో ఎమ్మెల్సీ అయ్యేవారని అన్నారు. పట్టుబట్టి బీజేపీ ఆపిందని... ఇప్పుడు వారు ఆపినప్పటికీ దాసోజుకు బీఆర్ఎస్ అవకాశం ఇచ్చిందని మాజీ మంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిది ఢిల్లీలో ఏమీ నడుస్తలేదన్నారు. సాక్షాత్తు రాహుల్ గాంధీ గుజరాత్‌లో రేవంత్‌ను ఉద్దేశించి తమ పార్టీలో బీజేపీకి కోవర్టులు ఉన్నారని అన్నారన్నారు. రేవంత్ జుట్టు ఢిల్లీలో ఉందని.. ఆయన స్థానంలో ఎవరు ఉన్నా అదే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. స్ట్రాంగ్ లీడర్లను బీజేపీ, కాంగ్రెస్ ఎదగనివ్వదని విమర్శించారు. ఇప్పటికీ మంత్రివర్గ విస్తరణ లేదన్నారు. రేవంత్ రెడ్డికి అంత ఉంటే ముందు కేబినెట్ విస్తరణ చేసేవారన్నారు. 39 సార్లు ఢిల్లీకి ఫ్లైట్ ఎక్కడం దిగడం తప్ప చేసింది ఏం లేదని విమర్శలు గుప్పించారు.

## అల్లు అర్జున్‌కు మరో షాక్..

హైదరాబాద్: ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప-2 చిత్రాన్ని వరస వివాదాలు వెంటాడుతున్నాయి. పుష్ప-2 విడుదల సందర్భంగా బెనిఫిట్ షోకి వెళ్లి ర్యాలీ నిర్వహించిన అల్లు అర్జున్ వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ సంధ్య థియేటర్?కు బన్నీ వెళ్లిన సందర్భంగా తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతిచెందగా.. ఆమె కుమారుడు ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. దీంతో పోలీసులు అతన్ని అరెస్టు చేసి రిమాండ్?కు తరలించారు. తనపై కేసులు నమోదు కావడంపై తెలంగాణ హైకోర్టును అల్లు అర్జున్ ఆశ్రయించి బెయిల్‌పై విడుదల అయ్యారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కాగా, తాజాగా పుష్ప-2 చిత్రం మరో వివాదంలో చిక్కుకుంది. ఆ సినిమాకు వచ్చిన లాభాలపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. బెనిఫిట్ షోలు, టికెట్ ధరలు పెంచడం

2లో



## ప్రణయ్ హత్య కేసులో తీర్పు!

2018లో సంచలనం సృష్టించిన ప్రణయ్ పరువు హత్య కేసులో ఈ రోజు నల్గొండ కోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఏ2కు ఉరిశిక్ష, మిగిలిన ఆరుగురికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది కోర్టు. అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో తుది తీర్పు రావడంతో మరోసారి ఈ కేసు విషయమై

2లో

## 39 సార్లు కాదు 99 సార్లు ఢిల్లీ పోతా..



హైదరాబాద్, మార్చి 10: అఖిల పక్ష సమావేశానికి పిలిస్తే కేంద్రమంత్రి కిషన్ రెడ్డిసికింద్రాబాద్‌లో ఉండి కూడా రాలేదని.. కేసీఆర్ బాధపడుతారని కేంద్రమంత్రి సహకరించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. మనోహర్ లాల్ కట్టర్ వచ్చేది కూడా కిషన్ రెడ్డికి తెలియదా అని

2లో

## కాంగ్రెస్‌లో ప్రక్షాళన ఇకనైనా జరిగేనా..?
## రాహుల్ గాంధీ వ్యాఖ్యల మర్మమేంటి..

అలాంటి వారు 10 మంది నుంచి 40 మంది వరకు ఉన్నా సరే.. వాళ్లందరినీ పార్టీ నుంచి తొలగించి ఒక సందేశం పంపాలి అని రాహుల్ వ్యాఖ్యానించారు.

## అల్లు అర్జున్‌కు మరో షాక్..

వల్ల పుష్ప-2 సినిమాకు భారీగా ఆదాయం వచ్చిందని, ఆ లాభాన్ని కళాకారులకు పంచాలంటూ న్యాయవాది జీఎల్ఎన్ నరసింహారావు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఇవాళ (సోమవారం) విచారణ చేపట్టిన ధర్మాసనం వాదనలు వినింది. పుష్ప-2 చిత్రానికి హోంశాఖ ప్రత్యేక ఉత్తర్వులిచ్చి మరీ బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంచుకోవడానికి అనుమతి ఇచ్చిందని కోర్టుకు జీఎల్ఎన్ నరసింహారావు తెలిపారు. ప్రభుత్వం అలా అనుమతివ్వడానికి గల కారణాలేంటో చెప్పలేదంటూ ఆయన ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సినిమా నిర్మాతలు బాగా లాభాలు పొందారని, వచ్చిన ఆ లాభాలను చిన్న చిత్రాల బడ్జెట్ రాయితీకి వినియోగించాలని కోరారు. అలాగే జానపద కళాకారుల పింఛను కోసం పుష్ప-2 లాభాలను కేటాయించేలా ఆదేశాలివ్వాలని హైకోర్టును కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం చిత్రాల లాభాలను కళాకారుల సంక్షేమానికి కేటాయించాలని ఆయన వాదించారు. అయితే, ఇప్పటికే బెనిఫిట్ షోలు, టికెట్ల వసూలు ముగిసిందని కదా? అని సీజే ప్రశ్నించగా.. వాటి వల్ల వచ్చిన లాభం గురించే పిటిషన్ దాఖలు చేశామని నరసింహారావు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు కాపీని సమర్పించాలని ఆదేశిస్తూ విచారణను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

## శ్రీ చైతన్య విద్యాసంస్థలపై ఐటీ దాడులు.

నగదు రూపంలో అధికంగా ఫీజులు వసూలు చేసి ప్రభుత్వానికి మాత్రం తక్కువగా చూపించారని ప్రాథమిక విచారణలో గుర్తించారని సమాచారం. అధికంగా ఫీజులు వసూలు చేస్తూ తప్పుడు లెక్కలు చూపించి పన్ను కట్టకుండా ఎగవేతకు పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే, ఐటీ అధికారులు ఈ వివరాలను అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

## 2025 రత్న టాటా లెజెండ్రీ అవార్డు అందుకున్న కొలకలూరి




ఘట్కేసర్ మార్చ్ 10 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని కొలకలూరి నవీన్ కుమార్ కి రత్న టాటా లెజెండ్రీ అవార్డు 2025 లభించింది. ఈ అవార్డును రవీంద్ర భారతి జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉమెన్స్ వెల్ఫేర్ చైర్మన్ శోభారాణి, జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ వి ఆర్ శ్రీనివాస్ రాజు, దైవాజ్ఞ శర్మ చేతుల మీదుగా ఈ అవార్డును కొలకలూరి నవీన్ కుమార్ కి ప్రధానం చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఇంకా అవార్డులు అధికంగా వారికి వారి వారి సేవలను గుర్తించి ప్రకటిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, వనజ, శ్రీధరాచార్యులు, వివిధ రాష్ట్రాల కర్ణాటక, మహారాష్ట్ర, వివిధ జిల్లాల నెల్లూరు, విజయవాడ, గుంటూరు నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద బ్రాహ్మణులకు ప్రభుత్వం అన్నిరంగాల్లో ప్రాతినిధ్యం కలిపించాలి

**అభయాంజనేయ బ్రాహ్మణ్ణ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి శేషగిరిరావు**



మేడిపల్లి, (నమస్తే హైదరాబాద్) : సామాజిక, ఆర్థిక, విద్యావరంగా వెనుకబడిబన పేదబ్రాహ్మణులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో ప్రోత్సావించి ప్రాతినిధ్యం కల్పించాలని అభయాంజనేయ బ్రాహ్మణ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి శేషగిరిరావు ప్రభుత్వాన్ని కోరారు. అగ్రకులాలు, జనరల్ కేటగిరిలో ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు (ఈబిసి) కి చెందిన అత్యంత ఆర్థికంగా వెనుకబడిన బ్రాహ్మణ్ణులకు ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వం చేయూతనందించి ఆదుకోవాలని, బ్రాహ్మణులకు పారిశ్రామిక రంగంతోపాటు, చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని పాలకుర్తి శేషగిరిరావు పేర్కొన్నారు. రాష్ట్రంలోని పేదబ్రాహ్మణులకు తెల్ల రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని అన్నారు.

## 39 సార్లు కాదు 99 సార్లు ఢిల్లీ పోతా.. మేకేంది బాధ

ప్రశ్నించారు. రీజనల్ రింగ్ రోడ్డు ఇచ్చామని మోడీ అన్నారని.. అదే ఇవ్వమని అంటున్నామన్నారు. జైపాల్ రెడ్డి తెచ్చిన మెట్రో కనిపిస్తోందని.. కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుందని ప్రశ్నించారు. భూసేకరణ అడ్డుకుంటుంది ఈటల, లక్ష్మణ్ అని ఆరోపించారు. ప్రాజెక్టులు ముందుకు వెళ్ళకుండా అడ్డుకుంటుంది రాష్ట్ర బీజేపీ నేతలే అని మండిపడ్డారు. మూసీకి నిధులు తెస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేసి గండపిండేరం తొడుగుతానన్నారు. సబర్మతి, యమునా, గంగా ప్రక్షాళనకు నిధులు ఇస్తున్న కేంద్రం మూసీకి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 39 సార్లు కాదు 99 సార్లు ఢిల్లీకి వెళ్తానని సీఎం తెలిపారు. ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారి రాష్ట్రానికి కావల్సినవి తెచ్చుకుంటానన్నారు. రాష్ట్రానికి కావాల్సిన అనేక అంశాలను క్లియర్ చేసుకొని వచ్చినట్లు తెలిపారు. కుల గణన ప్రభావమే అన్ని పార్టీలు బీసీలకు టికెట్లు ఇచ్చాయన్నారు. హరీష్ రావు మోసం వల్లే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓడిపోయామని విమర్శించారు.

## ప్రణయ్ హత్య కేసులో తీర్పు!

అందరిలోనూ ఆసక్తి పెరిగింది. నేరస్థులకు శిక్ష పడటంతో ప్రణయ్ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ప్రణయ్ భార్య అమృత్ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఫోన్ చేశారు. ప్రణయ్ హత్య జరిగిన సమయంలో రంగనాత్ నల్గొండ ఎస్పీగా ఉన్నారు. ఆ కేసును ఆయన డీల్ చేశారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా, కేసు విషయంలో పలు రకాల కన్ఫ్యూజన్స్ క్రియేట్ అయినా ఎక్కడా కూడా ఆయన వెనకడుగు వేయలేదు. తప్పు చేసిన వారికి శిక్ష పడాలనే పట్టుదలతో ఎంతో నిజాయితీ వ్యవహరించారు. దీంతో తన భర్త మరణానికి న్యాయం చేసినందుకు అమృత, రంగానాథ్‌కు ధన్యవాదలు తెలిపేందుకు ఫోన్ చేశారు. ఈ సందర్భంగా అమృత కాస్త భావోద్వేగానికి గురైనట్లు తెలుస్తోంది. ఈ కేసు విషయమై రంగనాథ్ మాట్లాడుతూ.. ఈ కేసులో అన్ని కోణాలు ఉన్నాయని, ఇది ఒక పరువు హత్య అని, కాంట్రాక్ట్ కిల్లర్లతో హత్య చేయించడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరస్థులు చాలా తెలివిగా వ్యవహరించారని రంగనాథ్ తెలిపారు. కేసు మొదట్లో చాలా గందరగోళంగా ఉందని, మారుతీరావు కూడా తనకు ఏమీ తెలియదని చెప్పాడని ఆయన అన్నారు. దర్యాప్తు ప్రారంభించిన మూడు రోజుల్లోనే కేసును ఛేదించామని తెలిపారు. ఈ కేసులో ఏ2 నిందితుడికి మరణశిక్ష, ఏ3తో పాటు మిగిలిన వారికి జీవిత ఖైదు పడటం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. నిజం ఎప్పుడూ నిజమేనని, ఎంత దాచినా అది బయటకు వస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇక ఈ కేసులో తీర్పు వెలువడిన నేపథ్యంలో ప్రణయ్ తల్లిదండ్రులు.. ప్రణయ్ సమాధి వద్ద నివాళు లర్పించి, కన్నీటి పర్యంతం అయ్యారు. ఈ కేసు విచారణలో సహకరించిన డీఎస్పీకి ధన్యవాదాలు తెలిపారు. వంద మంది సాక్షులు, 1600 పేజీల ఛార్జ్ షీట్ తో అప్పటి ఎస్పీ రంగనాథ్ నిందితులకు శిక్ష పడేలా నిక్కచ్చిగా వ్యవహరించారని కొనియాడారు. ఇక ఈ కేసులో మరణశిక్ష పడిన %ూ%2 నిందితుడు సుభాష్ శర్మను పోలీసులు చర్లపల్లి జైలుకు తరలించారు. %ూ%3 నిందితుడు అస్గర్ అలీని గుజరాత్ సబర్మతి జైలుకు, మిగిలిన ఐదుగురు నిందితులను నల్లగొండ జైలుకు తరలించారు.

## టౌన్ ప్లానింగ్ అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమావేశం



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి : చందానగర్ సర్కిల్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ సోమవారం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెరువులను స్వచ్ఛందంగా దత్తత తీసుకొని సిఎస్ఆర్ నిధులతో సుందరీకరణ అభివృద్ధి పనులు చేపడుతున్నామని, చెరువుల సుందరికరణలో భాగంగా పటేల్ చెరువు , గంగారాం పెద్ద చెరువు ల సుందరికరణ లో భాగంగా న్యాయ చిక్కులు ఏర్పడటంవలన కోర్ట్ పరిధిలో ఉండటం వలన సుందరికరణ పనులకు ఆటంకం ఏర్పడినది అని, పనులలో జాప్యం నెలకొంది అని, త్వరితగతిన న్యాయ వివాదాలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, టీడీఆర్ వంటి అంశాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూసి పనులు త్వరితగతిన ప్రారంభించాలని అధికారులకు ఎమ్మెల్యే గాంధీ చెప్పారు. కైదమ్మ కుంట చెరువు సుందరికరణకు తోడ్పాటును అందించాలని అన్నారు. అదేవిధంగా రోడ్లు, లింక్ రోడ్లకు ,రోడ్ల విస్తరణ పనులకు ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సాంకేతిక ప్రాసెస్ త్వరితగతిన జరిగేలా చూడాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసే విధంగా ప్రజల మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం మరిన్ని లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలని, స్థల సేకరణ జరిగి పెండింగ్ లో ఉన్న లింకు రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని ,అసంపూర్తిగా మిగిలిపోయిన నాలాల త్వరగా పూర్తయ్యేలా చూడాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఏసిపి నాగిరెడ్డి, టిపిఎస్ రాకేష్, సర్వేయర్ జగదీశ్వర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎండిన వరి పంటకు ఎకరాకు యాభై వేల రూపాయలు అందిచాలి

### సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల వ్యాప్తంగా సాగునీరు అందించడంలో విఫలం అయి నాలభై శాతం వరి పంటలు ఎండిపోయిన ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సోమవారం పర్యటించిన ఆయన మండల కేంద్రంలో విలేకరులతో . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు ప్రణాళిక లేకుండా రైతులకు అవగాహన కల్పించకుండా ప్రతి రైతు పెట్టిబడిని నష్టపోయారని అన్నారు . ఈ సందర్భంగా జిల్లాలో ఈ నెల 13 వ తేదీన రైతుల పక్షాన ధర్నా నిర్వహించనున్నరని నష్ట పోయిన ప్రతి ఎకరాకు యాభై వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని కోరారు . 16 వ తేదీన ముఖ్యమంత్రి ఈ జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ రాకముందే ప్రతి రైతుకు న్యాయం చేయాలని కోరారు. నూతనంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై మండల కేంద్రంకు వచ్చిన జాన్ వెస్లీ ని గ్రామపంచాయతీ జిల్లా సిఐటియు అధ్యక్షులు బత్తిని వెంకన్న పూల మాల వేసి శాలువాతో సన్మానించారు. వారి డిమాండ్ ల వినతి పత్రంను అందజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మహ్మద్ జహంగీర్ ,జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ ,రాయపర్తి రాజు ,ఇర్రి అహల్య ,బోట్ల శేఖర్ జిల్లా కమిటి సభ్యులు చుంచు యుగేందర్ ,జోగు ప్రకాష్ గ్రామపంచాయతీ కార్మికులు ఈదునూరి వెంకట్ రెడ్డి ,అయిలయ్య తదితరులు పాల్గొన్నారు .

## వెహికల్ చెక్ నిర్వహించిన ఘట్కేసర్ పోలీసులు

ఘట్కేసర్ మార్చ్ 10 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఈడబ్ల్యూఎస్ కాలనీ వద్ద జనరల్ వెహికల్ చెక్ నిర్వహించడం జరిగింది. ప్రజలందరూ హెల్మెట్ తప్పనిసరిగా వేసుకోవాలని, వెహికల్ పేపర్లు, మొబైల్ లో తమ వెంట కంపల్సరిగా తీసుకువెళ్లాలని ఎస్హెచ్ఓ పరశురాం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరసింహులు, ఏ ఎస్ ఐ తోట మహేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలి

## తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం





హైదరాబాద్(నమస్తే హైదరాబాద్ ):కల్లుగీత కార్మికుల ప్రమాద నివారణకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయదలచిన కాటమయ్య రక్షణ కవచం వృత్తి చేసే వారందరికీ వెంటనే ఇచ్చి ప్రమాదాలు నివారించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. సోమవారం హైదరాబాద్ నాగోల్ లోని సుప్రజ హాస్పిటల్ లో ప్రమాదానికి గురై వైద్యం చేసుకుంటున్న జనగామ జిల్లా చెందిన చీటకోడూర్ గ్రామానికి చెందిన బాల్నే శ్రీనివాస్, పెద్దమడూరు గ్రామానికి చెందిన గోడిశాల శ్రీనివాస్, గొల్లపల్లి తీగల పరశు రాములు, పోలగోని పాపయ్య మంచాల మండలం రంగారెడ్డి జిల్లా గురిని రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయ రాములు, వి వెంకట నరసయ్య, భాల్నే వెంకట మల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి చౌగావి సీతారాములు, బోయపల్లి సుధాకర్ , పరిధిల భాస్కర్, పరామర్శించడం జరిగింది. వీరికి రక్షణ కవచం ఇచ్చి ఉంటే ఈ ప్రమాదాలు జరిగి ఉండేవి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో గోవింద్ అనే గీత కార్మికుడు రక్షణ కవచం వాడడం వల్ల చెట్టు పైనుండి జారినప్పటికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఇప్పుడు వృత్తి సీజన్ అయినందున చాలామంది జారి పడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ఈ స్కీం ప్రారంభించి 9 నెలలు అవుతుంది. కానీ పంపిణీ నత్త నడక నడుస్తుంది. ఇప్పటివరకు 18 వేల మందికి మాత్రమే ఇచ్చారు. ఇంకా 2 లక్షల మందికి పైగా ఇవ్వాల్సి ఉంది. దీనికి తగిన బడ్జెట్ లేకపోవడంతో పంపిణీ మరియు ట్రైనింగ్ నిలిచిపోయాయి. సంబంధిత బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారు, ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు గారు చొరవచేసి తగిన బడ్జెట్ కేటాయించి వెంటనే అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ తొమ్మిది నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా 360 మంది చెట్టుపై నుండి జారిపడ్డారు. 42 మంది చనిపోయారు. అందరికీ ఇవ్వకపోతే వారి ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతాం. గత మూడు సంవత్సరాల నుండి చెట్టు పై నుండి పడి ప్రమాదానికి గురైన వారికి సుప్రజా హాస్పిటల్ లో ఉచితంగా వైద్యం అందిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్ గారికి కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ తరఫున అభినందనలు తెలియజేసింది. ఈ కాలంలో. 66 మందికి ఉచితంగా వైద్యం అందించారు. వారి సేవలు ఇదే విధంగా ఎల్లవేళలా ఉండాలని కోరడం జరిగింది. వారు మాట్లాడుతూ యాదగిరిగుట్టలో జరిగిన కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర సభలో ఇచ్చిన మాట ప్రకారం ప్రమాదం జరిగిన కల్లుగీత కార్మికులకు ఉచితంగా వైద్య సేవలందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు, వి. వెంకట నర్సయ్య, బాల్నే వెంకట మల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి చౌగాని సీతారాములు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బోయపల్లి సుధాకర్ గౌడ్, పరిధిల భాస్కర్, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ రైల్వే బ్రిడ్జ్ పనులపై కలెక్టర్కు, ఆర్ అండ్ బి ఎస్ఇ కి ఫిర్యాదు చేసిన మహిపాల్ రెడ్డి



ఘట్కేసర్ మార్చి 10 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ కీసర రహదారిపై కొండాపూర్ రైల్వే వంతెన బ్రిడ్జ్ పనులు నత్త నడకన సాగడంపై, కాంట్రాక్టర్ ని అడగగా బిల్లులు రాలేదని అందువల్లే లేట్ అవుతుందని తెలపడంతో, అడిషనల్ కలెక్టర్ ని కలిసి బ్రిడ్జ్ ను త్వరగా అయ్యేలా చూడాలని, కాంట్రాక్టర్ ను 18 నెలల్లో బ్రిడ్జి పూర్తయ్యేలా వర్క్ ఇచ్చారని, ఇప్పుడు ఆ కాంట్రాక్టర్ బిల్లులు వస్తేనే నేను కడతానని అనడంపై, అలాంటి నిబంధన ఏదైనా ఉందా అని అడిషనల్ కలెక్టర్, ఆర్ అండ్ బి, ఎస్ఇ నీ కలిసి వినతి పత్రం సమర్పించిన ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి. మాట్లాడుతూ బ్రిడ్జి పనులు ఆలస్యం అవ్వడం వలన ఘట్కేసర్ నుంచి కీసర వెళ్లే వాళ్ళు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఇరుకు ఇరుకు సందులలో ఇచ్చు వెళ్లి గాయాల పాలవుతున్నారని, బ్రిడ్జ్ ని త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్ట మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ యువ మోర్చ అధ్యక్షుడు అనిల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

కాజీపేట, మార్చి 10 (నమస్తే హైదరాబాద్)
కాజీపేట మండలంలో ఆరుట్ల రామచంద్ర రెడ్డి నగర్ లో సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎఫ్ఐ డబ్ల్యు భారతీయ జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు రాస మల్ల దీన పాల్గొని మాట్లాడుతూ మహిళలందరూ వంటింటికే పరిమితం కాకూడదని కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధి లో మహిళలు పాత్ర కీలకమని రాస మల్ల దీన అన్నారు మహిళ ఉపాధ్యా రాలైన సావిత్రిబాయి పూలే చిన్నతనం నుండే ఒక పేద గ్రామీణ కుటుంబంలో జన్మించిన మహిళలకు అందరికీ చదువు ఉండాలని పల్క, బల్పం పట్టి అందరికీ విద్య నేర్చుకొని సమాజంలో ముందుండాలని ఆనాడే అనేక నిర్బంధాలను ఎదుర్కొని మహిళల కోసం ముందుండి





పోరాటం చేయాలని పిలుపునిచ్చిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే గారని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో పోగుల రమాదేవి, జి కోమల ,ఏ రజిత, కే సరిత, సరూప, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# తాజా ఫుడ్స్ హెూటల్ ని ప్రారంభించిన మంత్రి ఈటల రాజేందర్

పోచారం మార్చ్ 10 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని వరంగల్ జాతీయ రహదారి నారపల్లి సూర్య హాస్పిటల్ ఎదురుగా తాజా ఫుడ్స్ ని ప్రారంభించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్. ఈటల మాట్లాడుతూ ఇండస్ట్రియల్ ఏరియా అభివృద్ధి చెందుతున్న నగరంలో ప్రజలు హెూటల్ అందుబాటులో ఉండటం చాలా అవసరమని, ప్రజలకు క్వాలిటీ ఫుడ్ అందుచినట్లయితే అతి త్వరలో ఈ హెూటల్ ఫైవ్ స్టార్ హెూటల్ స్థాయికి ఎదుగుతుందని, ఎదగాలని ఆశ భావం వ్యక్తం చేశారు. హెూటల్ యాజమని శేఖర్ మాట్లాడుతూ ప్రజలకు సరసమైన ధరలకు రుచికరమైన తాజా ఫుడ్స్ అందించాలని, పోచారం ప్రజలందరూ, హైవేపై వెళ్లేవాళ్లు కాజా ఫుడ్స్ లో మా యొక్క ఆదిత్యం స్వీకరించి ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, బిజెపి నాయకులు శివ, వై అజయ్ యాదవ్, బిజెపి నాయకులు, మున్సిపల్ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మల్లయ్య నగర్ కాలనీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



మేడిపల్లి,మార్చి 10( నమస్తే హైదరాబాద్ ) : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ లోని మల్లయ్య నగర్ కాలనీలో అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో 50 మంది పాల్గొని ఆటపోటీలు ఆడారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనదేశంలో పురుషాధిక్య సమాజపు సంకెళ్లను తెంచి తొలి అడుగువేసిన మహిళ యొక్క పాత్ర ఎంతో విశిష్టమైనదని తెలిపారు. భారత స్త్రీ ప్రపంచ స్త్రీలందరికీ ఆదర్శవాదిగా నిలుస్తోందన్నారు రాజకీయ వేత్తలుగా, శాసనకర్తలుగా, శాస్త్రవేత్తలుగా, విమాన చోదకులుగా, అంతరిక్షంలో వ్యోమగాములుగా, న్యాయవాదులుగా, వైద్యులుగాఅన్ని రంగాల్లో స్త్రీలు ముందడుగు వేస్తున్నారని కోనియాడారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గోన్నారు.

# చెరువు నీటిని పొదుపుగా వాడుకోవాలి

కోస్గి, మార్చి 10 చెరువు నీటిని రైతులు పొదుపుగా వాడుకోవాలని, భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని ఇరిగేషన్ ఏఈ నిర్మల అన్నారు. సోమవారం తోగాపూర్ గ్రామ శివారులోని దండంచెరువు తూము కాలువను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దండం చెరువు తూము తీశామని, ఈ తూము నుంచి తోగాపూర్, కోస్గి రైతులకు పంట పొలాలకు సాగునీరు అందు తుందన్నారు. నీటిని వృథా చేయకుండా పొదు పుగా వాడుకోవాలన్నారు. అక్కడక్కడా రాత్రి పూట కొంతమంది రైతులు కాలువలను బావు ల్లోకి మళ్లించి నీటిని నింపడం, కాలువలకు మోటార్లు వేస్తున్నారని అలాచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాలువ వెంట నిత్యం లష్కర్లు తిరుగుతారని, ఎవరైనా మోటార్లు వేయడం నీటిని వృథా చేయడం వంటివి చేస్తే సహించబోమన్నారు. కార్యక్రమంలో లష్కర్లు బాబయ్య, అంజి, రైతులు ఉన్నారు.

# ప్రజావాణికి 15 ఫిర్యాదులు

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 15 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్కు విన్నవిస్తూ దరఖాస్తులు సమర్పించా రు. కాగా దరఖాస్తులను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్షాలం, ట్రైనీ కలెక్టర్ గరీమానరుల, ఆర్డీవో రాంచందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళల హక్కుల సాధనలో కీలక పాత్ర పోషించిన సావిత్రి బాయి పూలే

## విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మిని చైతన్యమూర్తి

## సావిత్రిబాయి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన డాక్టర్ రజిని రుద్రమ



**నమస్తే హైదరాబాద్ :** మహిళల హక్కుల సాధనలో సావిత్రి బాయి పూలే కీలక పాత్ర పోషించారని క్రాంతిజ్యోతి గ్రూప్స్ సీఈఓ డాక్టర్ రజిని రుద్రమ అన్నారు.సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ లోని క్రాంతిజ్యోతి కార్యాలయంలో క్రాంతిజ్యోతి గ్రూప్స్ సీఈఓ డాక్టర్ రజిని రుద్రమ సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి మహిళల్లో చైతన్యం తీసుకుని వచ్చి చదువుకునేలాగా ప్రోత్సహించిన చైతన్యమూర్తి సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. మహిళలు చదువుకోవాలని వారికి చేదోడు వాదోడుగా నిలుస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేశారన్నారు.ప్రస్తుత కాలంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే ఆ మహనీయురాలు చేసిన కృషి ఫలితంతోనే సాధ్యమైందన్నారు.ఆ మహనీయురాలి జయంతిని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించడం గర్వకారణమని అన్నారు

# వర్షపు నీరు ఎక్కడ నిలువకూడదు

- ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- ఏబీసీలుగా పనులను చేపట్టాలి
- ప్రతి కాలనీలో పరిశుభ్రతలో లోపం లేకుండా చూసుకోవాలి
- 57 వ డివిజన్ లో 19 లక్షలతో కల్వర్ట్ నిర్మాణం కోసం భూమి పూజ చేసిన ఎమ్మెల్యే నాయిని
- 58 వ డివిజన్ ఎన్జీఓస్ కాలనీ,రాఘవేంద్ర నగర్ లో పర్యటించిన ఎమ్మెల్యే నాయిని
- పారిశుధ్య పనుల్లో జాప్యం పట్ల అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే







**నమస్తే హైదరాబాద్ :** :ప్రజలకు కల్పించాల్సిన కనీస సౌకర్యాలలో అధికారులు జాప్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి.సోమవారం నియోజకవర్గ పరిధిలోని 58 వ డివిజన్ ఎన్జిఓస్ కాలనీ, రాఘవేంద్ర కాలనీలలో ఎమ్మెల్యే నాయిని పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు.అంతర్గత రోడ్ల నిర్మాణాల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ప్రజలు సహకరించాలని కోరారు.కాలనీలో పర్యటిస్తున్న క్రమంలో విద్యుత్తు సమస్య,డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఎమ్మెల్యే నాయిని.నిత్యం ప్రజల సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధిలో భాగంగా వరంగల్ నగరంపై ప్రత్యేకంగా దృష్టి సారించారని నిధుల కేటాయింపు విషయంలో ఆయన కృషి చేస్తున్నారని అన్నారు.ఇప్పటికే 183 కోట్ల నిధులను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి కేటాయించారని తెలిపారు.ప్రధాన సమస్యలను ఏబీసీ విభాగాలుగా విభజించి పనులు చేపట్టామని వివరించారు. పార్టీలకు అతీతంగా నాకు ఓటువేసి గెలిపించిన ప్రజలకు సేవ చేయడం నా బాధ్యత అని తెలిపారు. గతపాలకులు పార్టీల పరంగా నిధులను కేటాయించి వివక్ష చూపారని విమర్శించారు.ఈ ఐదేళ్ల కాలంలో పార్టీలు చూడమని,సమస్యలు ప్రతి అసమానతలు లేకుండా చేస్తానని అన్నారు.కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ,విద్యుత్తు సరఫరా వంటి సమస్యల పట్ల అధికారులు దృష్టి సారించాలన్నారు. కల్వర్ట్ నిర్మాణ పనులకు భూమి పూజ: 57 వ డివిజన్ పరిధిలోని కుడా కాలనీలో మునిసిపల్ కార్పొరేషన్ నిధుల నుంచి రూ 19 లక్షలతో నూతన బ్రిడ్జ్ (కల్వర్ట్) నిర్మాణానికి భూమి పూజ చేశారు.నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం మురికి కాలువ వెంట కలియతిరిగి పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు,అధికారులు,కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వైద్య విద్యార్థికి మహా ఆది సేవ సమితి ఆపన్న హస్తం




**నమస్తే హైదరాబాద్ :** :నిరుపేద వైద్య విద్యార్థికి మహా ఆది సేవ సమితి ఆపన్న హస్తం అందించింది.హసన్ పర్తికి చెందిన బొక్క కుమారస్వామి,సునీత దంపతుల కుమార్తె స్మైలికాదేవి వరంగల్ ప్రతిమా రిలీఫ్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సెకండ్ ఇయర్ చదువుతుంది.వీరు నిరుపేద కుటుంబం అయినందున ఈ అమ్మాయికి చదువు నిమిత్తము రూ.లు 13000/- ఆర్థిక సహాయమును మాస్ సంస్థ ప్రతినిధులు మైనింగ్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ చిన్నపల్లి కొమరయ్య,జైళ్ల శాఖ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాతంగి వీరస్వామి, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ కుంభగిరి యేసుదాస్,డాక్టర్ చిన్నపెల్లి విజయ్ కుమార్ లు అందజేశారు.ఈ సందర్భంగా మాస్ ప్రతి నిధులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం పే బ్యాక్ టూ సొసైటీలో భాగంగా ఇప్పటీవరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో మాదిగ నిరుపేద విద్యార్థులకు సుమారుగా 30 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు.ఆర్థికంగా వెనకబడిన మాదిగ నిరుపేద విద్యార్థులను ఉన్నత విద్య సహాయం కోసం మాస్ ప్రతినిధుల దృష్టికి తీసుకురాగలిగితే సహాయం చేయడం జరుగుతుందని తెలిపారు.

# రంయ్యాల శ్రీధరాచార్యులకు భారత్ కళా గౌరవ్ పురస్కార్ 2025 అవార్డు



**నమస్తే హైదరాబాద్ :** :వరంగల్ జిల్లాలోని పోచమ్మ మైదానం ఎల్ బి నగర్ లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల మాసూమ్ అలీలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ రంయ్యాల శ్రీధరాచార్యులను టెలివి 9 చేతన బ్రాడ్ కాస్టింగ్ నెట్ వర్క్ ప్రైవేటు లిమిటెడ్ వారి ఆధ్వర్యాన ఛత్రపతి శివాజి మహరాజ్%ళి%సిఎస్ఎమ్%రి% 9 టివి పదిహేనవ వార్షికోత్సవం పురస్కరించుకొని బిర్ల ప్లానిటోరియంలోని భాస్కర్ ఆడిటోరియం హాల్ లో జరిగిన కార్య క్రమంలో విద్యా,సాంస్కృతిక,క్రీడా, సామాజిక రంగాల్లో అందించిన సేవలకుగాను భారత్ కళా గౌరవ్ పురస్కార్ అవార్డుతో సత్కరించింది.ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ ముఖ్య అతిధిగా పాల్గొన్న ఈ కార్య క్రమంలో టెలివి 9 చేతన బ్రాడ్ కాస్టింగ్ నెట్ వర్క్ ప్రైవేటు ఓనర్ సీఈఓ,చీఫ్ ఎడిటర్ సత్యనారాయణ జాదవ్,ఓనర్ ఎండీ ప్రియాంక జాదవ్,భజరంగ్ దళ్ అధ్యక్షులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్న ఈ కార్య క్రమంలో దేశ వ్యాప్తంగా వివిధ రంగాలలో సమాజానికి విశేష సేవలందిస్తున్న దాదాపు ముప్పై మందికి అవార్డులు అందించి సత్కరించింది.ఇదే కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ %ళి%సిఎస్ఎమ్%రి% 9టివి ఆధ్వర్యాన అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఐదవ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ వ్యాప్తంగా వివిధ రంగాలలో సేవలందిస్తున్న మహిళలకు అవార్డులు అందించి సత్కరించింది.

# సావిత్రి బాయి పూలే జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి

## మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వర్ధన్నపేటలో సావిత్రి బాయి పూలే 128 వ వర్ధంతి



**నమస్తే హైదరాబాద్ :** :కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా మహిళల సకల హక్కుల కోసం పోరాటాలు చేసి నూతన వ్యవస్థ కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన సావిత్రి బాయి పూలే జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చి విద్యార్థులకు,యువతీయువకులకు తెలియజేయాల్సిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు డిమాండ్ చేశారు.సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే128 వ వర్ధంతి సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు,ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త,భారత దేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలు,రచయిత,నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసి,కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి సావిత్రి బాయి పూలే అని కొనియాడారు.ఆధునిక విద్య ద్వారానే స్త్రీకి విముక్తి సాధ్యపడుతుందని నమ్మి సావిత్రిబాయి పూలే పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరుపట్ల అంజయ్య,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పోలిటిబ్యూరో సభ్యులు ఈరెల్లి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జనగం చంద్రమౌళి, గాదే గణేష్,చెరుపల్లి అశోక్,మరుపట్ల సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ

## టీం సభ్యులకు అందజేసిన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ప్రమోద్



**నమస్తే హైదరాబాద్ :** క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు బొక్కల ప్రమోద్ అందజేశారు.సోమవారం మండలంలోని కొంకపాక గ్రామంలో కల్చరల్ అండ్ యూత్ స్పోర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో ఉగాది పండుగ సందర్భంగా నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వాహకులకు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు బొక్కల ప్రమోద్ తన స్వంత ఖర్చుతో టీషర్టు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ధృఢత్వానికి దోహదపడుతాయని తెలిపారు. విద్యార్థులు,యువత చదువుతో పాటు క్రీడా రంగంలో రాణించాలని కోరారు.గ్రామీణ క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు, యువకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

## వర్ధన్నపేటలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**నమస్తే హైదరాబాద్ :** :వర్ధన్నపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయం పరిపాల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు విద్య బోధన చేసి ఆకట్టుకున్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా డీఈవో,ఎంఈఓ గా వ్యవహరించి తమ చాకచక్యాన్ని ప్రదర్శించారు.ఈ సందర్భంగా డిఇఓగా ఎస్ అక్షిత,ఎంఈఓగా ఆఫ్రిన్, ప్రధానోపాధ్యాయురాలుగా బి అక్షత, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు వ్యవహరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు భ్యాల భ్యాట్రీస్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు తమ యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించడం చాలా గొప్ప విషయం అన్నారు. విద్యార్థులలో ఉండే విజ్ఞానాన్ని వెలికి తీసే అందుకే స్వయం పరిపాల దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు.విద్యార్థులలో నైపుణ్యం పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి రాజకుమారి, ఎం అనిత,ఎండి రహీం,టి శ్రీనివాస్,జి సురేష్, గాయల సుమన్,తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ థౌసండ్ పిల్లర్స్ అధ్యక్షుడు చొప్పరి సోమయ్యకు సన్మానం



**నమస్తే హైదరాబాద్ :** :లయన్స్ క్లబ్ థౌసండ్ పిల్లర్స్ అధ్యక్షుడు చొప్పరి సోమయ్య, కార్యదర్శి బొద్దున వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు.సోమవారం జిల్లా 320 ఎఫ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రాంతిజ్యోతి:లయన్స్ క్లబ్ థౌసండ్ పిల్లర్స్ అధ్యక్షుడు చొప్పరి సోమయ్య, కార్యదర్శి బొద్దున వెంకటేశ్వర్లు,కోశాధికారి త్రిపురోజు రవికుమార్ లను లయన్స్ క్లబ్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు,చేస్తున్న సేవలకు గాను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలను మరింతగా విస్తృత పరిచి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

# విద్యారంగానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

- పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు సీఎం రేవంత్ కృషి
- పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు నిధులు మంజూరు పట్ల హర్షం
- సీఎం,డిప్యూటీ సీఎం,ఎమ్మెల్యే రేవూరి చిత్రపటానికి పాలాభిషేకం






**నమస్తే హైదరాబాద్ :** :తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేస్తూ నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ తెలిపారు. పరకాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం పరకాల పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ల ఏర్పాటుకు (ఒక్కో పాఠశాలకు 200కోట్ల చొప్పున) మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 55పాఠశాలలకు 11వేల కోట్ల నిధులను కేటాయిస్తూ జీవో జారీ చేయడం హర్షించదగిన విషయమని అన్నారు.పరకాల నియోజకవర్గంలో 200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కాబోతుందని వెల్లడించారు.పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి,పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి,కుంకుమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు,నాయకులు రంజాన్ అలీ,మడికొండ సంపత్,పట్టణ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 24/7ప్రజలకు అందుబాటులో వుంటూ సేవలందిస్తాం

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్






**నమస్తే హైదరాబాద్ :** :నిరంతరం ప్రజలకు సేవలదిస్తూ 24 %ఇ% 7 ప్రజలకు అందుబాటులో వుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు.రాష్ట్ర ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.సోమవారం ఉదయం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్‌కు డిసిపిలు,అదనపు డిసిపిలు పుష్పాగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.అనంతరం సాయుధ పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం నూతన పోలీస్ కమిషనర్‌గా పూర్వ సిపి అంబర్ కిషోర్ ఝా నుండి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా అంబర్ కిషోర్ ఝా నూతన పోలీస్ కమిషనర్ పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నూతస పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వంద శాతం శాంతి భద్రతలను కాపాడుతామని,ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగే విధంగా ఇరువై నాలుగు గంటలు ప్రజల కోసం పని చేస్తామని,ప్రధానంగా నేరాల నియంత్రణతో పాటు,ట్రాఫిక్ క్రమబద్దీకరణకై కృషి చేస్తామని, ప్రస్తుతం పోలీసులు ఎదుర్కోంటున్న సవాళ్ళు అయిన సైబర్ క్రైం,మత్తు పదార్థాల కట్టడితోపాటు మత్తు పదార్థాల వినిగయోగించేవారు, విక్రయించేవారి పట్ల కఠినంగా వ్యవహరించబడుతుందని,ముఖ్యంగా మహిళల భద్రత పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని తెలిపారు.రాబోవు రోజుల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులను మరింత బలోపేతం చేయడం జరుగుతుందని నూతన పోలీస్ కమిషనర్ తెలిపారు.అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన వరంగల్ పోలీస్ కమీషనర్ సన్‌ప్రీత్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసిన వారిలో డీసీపీలు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్,అంకిత్ కుమార్,ఏ.ఎస్పీ చైతన్య,అదనపు డీసీపీలు రవి,సురేష్ కుమార్ తో పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ చెందిన ఏసిపిలు,ఇన్‌స్పెక్టర్లు,ఆర్.ఐలు,ఆర్.ఎస్.ఐలు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది వున్నారు.

# మంత్రి తుమ్మల ను కలిసిన టీజీ క్యాబ్ చైర్మన్, డిసిసిబి చైర్మన్లు



**నమస్తే హైదరాబాద్ :** :రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్,డిసిసిబి చైర్మన్లు కలిశారు.సోమవారం హైదరాబాద్ లోని మంత్రుల నివాసంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును డిసిసిబి చైర్మన్ లతో పాటు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డిసిసిబి బ్యాంకుల పని తీరుపై,సహకార సంఘాల బలోపేతంపై,వ్యవసాయ రుణాలపై మంత్రి వారితో చర్చించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ డీసీసీబీ చైర్మన్ దేవేందర్,అదిలాబాద్ డిసిసిబి చైర్మన్ బొజారెడ్డి,నల్గొండ డిసిసిబి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,నిజామాబాద్ డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి,ఖమ్మం డిసిసిబి చైర్మన్ వేంకటేశ్వర రావు, మహబూబ్ నగర్ డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 18న కేయూలో యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు

## పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు

## కేయూ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ముందు కరపత్రాలు ఆవిష్కరణ




**నమస్తే హైదరాబాద్ :** :కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన యూజీసీ నూతన ముసాయిదాను వ్యతిరేకిస్తూ పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో మార్చి 18న యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు తెలిపారు. సోమవారం పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ కార్యవర్గం ఆధ్వర్యంలో అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ముందు రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా బి. నరసింహారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్,సంఘ్ పరివార్ శక్తుల కనుసన్నాల్లో యు.జీ.సి. నూతన ముసాయిదా రూపొందించి, భారత రాజ్యాంగం ఉమ్మడి జాబితాలో పొందుపరిచిన విద్యారంగాన్ని తన గుప్పెట్లోకి తీసుకొని విద్య రంగాన్ని పూర్తిగా కాషాయీకరించడమే కాకుండా ప్రైవేట్,కార్పొరేట్ పెట్టుబడిదారులకు అప్పగించే కుట్రలకు పాల్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని, వైస్ ఛాన్సలర్ ల నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలరాసే యూజీసీ నూతన ముసాయిదాను రద్దు చేస్తూ తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో గత 13 సంవత్సరాలుగా యూనివర్సిటీలో శాశ్వత ప్రతిపాదికన టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో విశ్వవిద్యాలయాల విద్య వ్యవస్థ నిర్వహణ అగమ్య గోచరంగా తయారైందన్నారు.నాణ్యమైన బోధన,పరిశోధనల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సరిపడా నిధులు కేటాయించకపోవడంతో విశ్వవిద్యాలయాలు తీవ్ర సంక్షోభంలో కోరుకుపోయి మూసివేత దిశగా పయనిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

మార్చి 18న కేయూలో నిర్వహించే యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సుకు కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే, కేయూ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వై.వెంకయ్య, దేశంలోని వివిధ యూనివర్సిటీ విద్యార్థుల ప్రతినిధులు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు.ఈ సదస్సుకు విద్యార్థులు,అధ్యాపకులు,మేధావులు, ప్రజాస్వామిక వాదులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు.కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు బి. బాలకృష్ణ,ప్రధాన కార్యదర్శి వి. కావ్య,రాష్ట్ర నాయకురాలు పి.అనూష,నాయకులు గణేష్, యాదగిరి,పెరియార్,సౌమ్య,సాధన,శ్రీజ,చారి, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న స్త్రీ శక్తి

## పీఆర్టీయు టిఎస్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్







**నమస్తే హైదరాబాద్ :** :స్త్రీ శక్తి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఇంకను చెందవలసిన అవసరమున్నదని పీఆర్టీయు టిఎస్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ తెలిపారు.సోమవారం పీఆర్టీయు టిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ వెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారత ఆవశ్యకత పై ప్రసంగించారు. పీఆర్టీయు టిఎస్ వర్ధన్నపేట అధ్యక్షులు నిమ్మ మనుజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవం సందర్భంగా తమ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్త్రీ జాతిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.మండల ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ మాట్లాడుతూ లింగ వివక్ష అనేది ఇంకను పూర్తిగా నిర్మూలించబడలేదని,ఆ నిర్మూలన ఇంటి నుండే మొదలవ్వాలని అన్నారు.అనంతరం మండల అభివృద్ధి అధికారి వెంకటరమణ,ఇల్లంద కాంప్లెక్స్ హెడ్మిస్ట్రెస్ విజయ లక్ష్మి లను ఘనంగా సన్మానించారు.అనంతరం వివిధ పాఠశాలలనుండి ఎంపిక చేసిన మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పీఆర్టీయు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అబ్దుల్ గఫార్,మండల విద్యా శాఖాధికారి శ్రీధర్,పీఆర్టీయు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు,బండ రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు,గట్టు వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రావు,జిల్లా బాధ్యులు పారుపల్లి సమ్మ రెడ్డి శోభకిరణ్,బేతి సమ్మయ్య,కుసుమ కుమారస్వామి,మండల అసోసియేట్ అధ్యక్షులు తమ్మి దయాకర్,మహిళా ఉపాధ్యక్షురాలు కురాకుల సుజాత,కార్యదర్శి ధార భవాని,కిషోర్, సర్వన్,తదితరులు పాల్గొన్నారు.

# న్యూ పవర్ కుంపు అకాడమీ ద్వారా స్వరక్షణ, యుద్ధ నైపుణ్యం సాధ్యం

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన అంజయ్య యాదవ్
- న్యూ పవర్ కుంపు అకాడమీ మాస్టర్స్ బాలరాజ్, అహ్మద్ ఖాన్





**నమస్తే హైదరాబాద్ :** :న్యూ పవర్ కుంపు అకాడమీ ద్వారా స్వరక్షణ,యుద్ధ నైపుణ్యం పెంపొందుతుందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు.ఆదివారం కొత్తూరు మండల కేంద్రంలో నిర్వహించిన ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో గెలుపొందిన న్యూ పవర్ కుంపు అకాడమీ విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసిన అనంతరం మాట్లాడారు.ప్రాచీన కాలం నాటి నుంచి కుంపు, కరాటేతో మానవునికి సంబంధాలు ఉన్నాయని, ఒక్కో దేశంలో ఒక్కో పేరుతో కుంపు,కరాటేలో శిక్షణ పొందుతుంటారని చెప్పారు.నేటితరం చిన్నారులు, యువత ఖచ్చితంగా కుంపు,కరాటేలో ప్రావీణ్యం ఉండాలని,చదువుతోపాటు కుంపులో కూడా శిక్షణను పొందాలని సూచించారు.కుంపు,కరాటే పై వివిధ ప్రాంతాలలో,గ్రామాలలో శిక్షణ ఇవ్వడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు.ముఖ్యంగా బాలబాలికలు ఈ విద్యలో శిక్షణ పొందితే స్వీయ రక్షణతో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించుకోవచ్చని తెలిపారు.కొత్తూరు మండల కేంద్రంలో కుంపు,కరాటే పోటీలను నిర్వహించడం సంతోషకరమని,నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్,ఎమ్మె సత్యనారాయణ, నతరాజ్,కౌన్సిలర్లు రాజేందర్ గౌడ్,యాదయ్య, బాలరాజు,శ్రీశైలం,రవి నాయక్,రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి బాయి పూలేకు ఘన నివాళులు అర్పించిన బండౌతపురం గ్రామ మహిళలు

**నమస్తే హైదరాబాద్ :** :సమాజంలోని అన్ని వర్గాల మహిళలు విద్యనభ్యసించాలనే తలంపుతో పాఠశాలను ఏర్పాటు చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే ఆశయాలు సాదిద్ధామని అన్నారు.సావిత్రి బాయి వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం మండలంలోని బండౌతపురం గ్రామంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి మహిళలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే త్యాగాలను భవిష్యత్ తరాలకు అందచేయాల్సిన బాధ్యత మనందరి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



# నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

## ఎస్ఆర్ఆర్ సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** బిఆర్ఎస్ పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని ఎస్ఆర్ఆర్ సంస్థల అధినేత,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఐత జంపి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగ అతన్ని పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బొమ్మిదేని నారాయణ సతీమణి దేవకమ్మ, పెర్కవేడు గ్రామానికి చెందిన మంచాల మల్లమ్మ, ఊగా యాకయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబాలకు కుటుంబానికి 50 కిలోల బియ్యం వంటనూనె అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు కష్టసుఖాల్లో వెన్నంటే ఉంటానని తెలిపారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అండదండలు ప్రతి ఒక్క కార్యకర్తకు ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతాకుల రంగారెడ్డి,ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్, మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,గజవెల్లి ప్రసాద్,చెడుపాక కుమార్, సంధి దేవేందర్ రెడ్డి,తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,గబ్బెట యాకయ్య,కొమ్ము రాజు,ఎల్లస్వామి,కోలా సంపత్, ఎండీ యూసఫ్,చందు రామ్,ఐత కుమార్,గారె నరేష్,ఐత రవి,ఐత రాజు,తదితరులు పాల్గొన్నారు.

## నేటి తరం మహిళలు అన్ని రంగాలలో ఉన్నారంటే సావిత్రి బాయి పూలే త్యాగ ఫలం

### కురుమ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదారి అయిలన్న



నమస్తే హైదరాబాద్ : :సావిత్రి బాయి పూలే త్యాగ ఫలితమే నేటి తరం మహిళలు అన్ని రంగాల్లో ముందజలో ఉండడం అని కురుమ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదారి అయిలన్న అన్నారు. సోమవారం సావిత్రిబాయి పూలే వర్ధంతిని కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు వంగ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కురుమ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదారి అయిలన్న కార్యాలయంలో నిర్వహించారు.ఈ సంధర్భంగా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదారి అయిలన్న కురుమ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గడప కోటేశ్ కుమార్ సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి మహిళల్లో చైతన్యం తెచ్చి చదువుకునేలా ప్రోత్సహించిన సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి దిక్సూచి అని అన్నారు.మహిళల హక్కుల సాధనలో ఆమె కీలక పాత్ర పోషించారన్నారు.మహిళలు చదువుకోవాలని వారికి చేదోడు వాదోడుగా నిలుస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేశారన్నారు.ప్రస్తుత కాలంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే ఆ మహనీయురాలు చేసిన కృషి తోనే సాధ్యమైందన్నారు.నేటి మహిళలు అన్ని రంగాలలో ఉన్నారంట్ వారి త్యాగం వారు చేసిన సేవా అని అన్నారు.వారి త్యాగం నేటి తరానికి బోదించవలసిన బాధ్యత మనపై ఉన్నదన్నారు.ఆ మహనీయురాలి జయంతిని తెలంగాణ ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమములో దూడం చంద్రశేఖర్,మియాపురం రాజెంద్ర చారి, చింతకింది శ్రీనివాస్ పటేల్,పిట్టల హరీశ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన సీపీ సన్ ప్రీత్ సింగ్





నమస్తే హైదరాబాద్ : :సీఎం పర్యటన ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సోమవారం పరిశీలించారు.ఈ నెల 16 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పర్యటన నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ ఘనపూర్ డివిజినల్ పోలీస్ అధికారులతో కలిసి పాలకుర్తి రోడ్డులోని శివుని పల్లిలో స్థలాన్ని సందర్శించి పబ్లిక్ మీటింగ్ సంబంధించి పోలీస్ పార్కింగ్ స్థలాలు,హెలిప్యాడ్, పరిశీలించడంతో పాటు సీఎం కు కల్పించాల్సిన భద్రత ఏర్పాట్లు,పోలీస్ బందోబస్త్ పై పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో సమీక్ష జరిపారు.

# అన్నారం షరీఫ్ దర్గాలో తలనీలాల అవినీతికి పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేయాలి

## తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్

### ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు



నమస్తే హైదరాబాద్ : :అన్నారం షరీఫ్ దర్గాలో తలనీలాల అవినీతికి పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్ వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవిని కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవికి తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ దర్గాలో తలనీలాలు మాయం చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్ మాట్లాడుతూ అన్నారం షరీఫ్ దర్గాలో సుమారుగా 60 లక్షల విలువగల తలనీలాలు ఎలాంటి అనుమతులు లేకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ వాటిని విక్రయించిన వారిని చట్టరీత్యా చర్యలు తీసుకొని శిక్షించాలని అన్నారు.అవినీతి జరిగిన సొమ్మును తిరిగి ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలన్నారు.దర్గాలో మౌలిక వసతులు కల్పించి,అవినీతి అక్రమాలకు తావు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గుండె సురేష్,తాటికాయలు ఎల్లయ్య,రాజు,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలి

## ఈ నెలాఖరు వరకే 25 శాతం రాయితీతో గడువు

## వరంగల్,హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారాదా,పి. ప్రావీణ్య



నమస్తే హైదరాబాద్ : ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ సదుపాయాన్ని లేఅవుట్,నాన్ లేఅవుట్ పాట్ల యజమానులు,డెవలపర్లు,ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్,హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారాద,పి.ప్రావీణ్యలు అన్నారు.సోమవారం హనుమకొండలోని కుడా కార్యాలయంలో వారు జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే,సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఎల్ఆర్ఎస్ పై లేఅవుట్ డెవలపర్లు,సర్వేయర్లు, యజమానులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు రెగ్యులరైజ్ చేసుకోవాలని అన్నారు.ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు.26 ఆగస్టు 2020 కు ముందు రిజిస్ట్రేషన్ అయిన తర్వాత కచ్చా లేఔట్ చేసిన వారు,వాటిలో ప్లాట్ లు తీసుకున్న ఎల్ఆర్ఎస్ కు వచ్చిన దరఖాస్తుదారులు క్రమబద్దీకరించు కొనేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.రెగ్యులరైజ్ చేసుకోవడానికి 25 శాతం రాయితితో ఈ నెలాఖరు (మార్చి 31) వరకే ప్రభుత్వం గడువు కల్పించిందని అన్నారు. గడువు పొడగింపు ఉండదని,కల్పిస్తున్న రాయితీ ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు,రైటర్ లు,బిలరు ప్లాట్ల కొనుగోలు చేసిన వారికి సమాచారం,అవగాహన కల్పించి సకాలంలో ఎల్.ఆర్.ఎస్. చేయించుకునే విధంగా బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు అవగాహన లేకపోవడం లేదా సమాచారం లేకపోవడం వల్ల సద్వినియోగం చేసుకోకుంటే రేపటినాడు ఎప్పుడైనా ఎల్.ఆర్.ఎస్ ఆమోదం లేని ప్లాటు పై ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వాల్యూ పై ప్రో రేటా ఫీజుతోపాటు 14 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు.నిషేధిత స్థలం లేదా చెరువు,కుంట కింద లేకుంటే ప్లాట్ల యజమాని ఫోన్ కు నేరుగా ఎంత డబ్బులు కట్టాలో సమాచారం వెళుతుందన్నారు.ఏదేని కారణం చేత ఎల్.ఆర్.ఎస్. తిరస్కరణకు గురి అయితే చెల్లించిన డబ్బుల



నుంచి 10 శాతం ప్రాసెసింగ్ ఫీజు కింద మినహాయించుకొని మిగిలిన 90 శాతం డబ్బులు తిరిగి ప్లాటు యజమాని ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వివరించారు.ఎల్.ఆర్.ఎస్ ఉంటే ప్లాటుకు రక్షణ ఉంటుందని,ఎవరు అక్రమించుకోడానికి అవకాశం ఉండదని అదేవిధంగా లే అవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు.భవిష్యత్తులో ప్లాటు అమ్ముకోవాలనుకున్న ఎల్ఆర్ఎస్ ఉన్న ప్లాటుకు మంచి డిమాండు ఉంటుందని తెలియజేశారు. అధికారులు,మున్సిపల్ కమిషనర్లు,బిల్డర్లు,లే అవుట్ ప్లానర్ ప్లాటు యజమానులతో సంప్రదించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేవిధంగా చూడాలని కోరారు.ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ చేసుకోవడంపై డెవలపర్లు, ప్లాట్ల యజమానులు అడిగిన పలు సందేహాలను కలెక్టర్లు,కమిషనర్ నివృతి చేశారు.ఈ సమావేశంలో కుడా పిఓ అజిత్ రెడ్డి, సిటీ ప్లానర్ రవీందర్,జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి,సంబంధిత శాఖల అధికారులతో పాటు లేఅవుట్,నాన్ లేఅవుట్ యజమానులు డెవలపర్లు,టౌన్ ప్లానర్లు,లే అవుట్ రైటర్లు,బిల్డర్లు,సర్వేయర్లు,తదితరులుపాల్గొన్నారు.

# రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపీ



నమస్తే హైదరాబాద్ : :రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సోమవారం సదర్శించారు.ఈ సందర్బంగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు, రికార్డ్ గదులను పరిశీలించి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల సమాచారం,స్టేషన్ విధులు నిర్వహిస్తున్న అధికారులు,నిబ్బంది వివరాలను సీపీ అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ మొక్కల పెంపకం పై సీపీ అధికారులను అభినందించారు. సీపీ వెంట డీసీపీ రాజమహేంద్ర నాయక్,ఏసీపీ భీం శర్మ,సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ వున్నారు.

# దేశ చరిత్రలో ఎస్సి వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్న మొదటి సీఎం రేవంత్ రెడ్డి

- ఢిల్లీలో మీడియా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య
- కులగణన చేయడానికి ఎవరు సాహసించలేదు అలాంటి సాహసోపేతమైన అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి పూర్తిచేశారు
- గత బిఆర్ ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేసింది
- కాంగ్రెస్ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు
- రెండు మూడేళ్లలో వరంగల్ ప్రజలకు మామునూరు ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తుంది
- 15 ఏళ్ల నుంచి మామునూరు ఎయిర్ పోర్ట్ పెండింగ్ లోనే ఉంది
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతో సాధించి చూపించారు
- ఇటీవల నో అబ్జక్షన్ లెటర్ వచ్చింది
- కాకతీయ మెగా టెక్స్ టైల్స్,ఇతర పారిశ్రామిక అభివృద్ధికి మమునూరు ఎయిర్ పోర్ట్ ఎంతగానో ఉపయోగపడనుంది
- మాటల్లో చెప్పడం కాదు చేతల్లో చేసి చూపించిన సీఎం,డిప్యూటీ సీఎంలకు కృతజ్ఞతలు
- కాజీపేట డివిజన్ సహా రైల్వే పెండింగ్ అంశాలను పరిష్కరించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరాం
- కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు
- పేద పిల్లల భవిష్యత్తుపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 11 వేల కోట్లు మంజూరు



నమస్తే హైదరాబాద్ : :కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. 15 ఏళ్ల నుండి పెండింగ్ ఉన్న మమునూరు ఎయిర్ పోర్ట్ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతో సాధించి చూపించారని తెలిపారు.మామునూరు ఎయిర్ పోర్ట్ విస్తరణకు అవసరమైన 256 ఎకరాల భూ సేకరణకు 205 కోట్లు విడుదల చేస్తూ తెలంగాణ ప్రభుత్వం గతంలోనే జీవో విడుదల చేసిందని పేర్కొన్నారు. ఎయిర్ పోర్ట్ కట్టడానికి సంబంధించి డిజైన్లతో కూడిన డీపీఆర్ సిద్ధం చేయాలని ఎయిర్ పోర్ట్ అథారిటీకి రోడ్లు,భవనాల శాఖ లేఖ రాసిందన్నారు. మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి.మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్చలు జరిపి ఇటీవల నో అబ్జక్షన్ లెటర్ తీసుకొచ్చారన్నారు.కాకతీయ మెగా టెక్స్ టైల్స్,ఇతర పారిశ్రామిక అభివృద్ధికి మామునూరు ఎయిర్ పోర్ట్ ఎంతగానో ఉపయోగపడనుందని తెలిపారు.రెండు మూడేళ్లలో వరంగల్ ప్రజలకు ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తుందని ఎంపీ అన్నారు.మాటల్లో చెప్పడం కాదు, చేతల్లో చేసి చూపించిన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య కృతజ్ఞతలు తెలియజేశారు.దేశ చరిత్రలోనే ఎస్సి వర్గీకరణకు సానుకూలంగా నిర్ణయం తీసుకున్న మొదటి సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.కులగణన చేయడానికి ఎవరు సహసించలేదని,అలాంటి సాహసోపేతమైన అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి పూర్తి చేశారన్నరు. తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని వెల్లడించారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందను స్పష్టం చేశారు.మొదటి దశలో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను అందుబాటులో తీసుకొచ్చి అందిస్తున్న ఘనత సీఎం దని అన్నారు.కాజీపేట డివిజన్ సహా రైల్వే పెండింగ్ అంశాలను పరిష్కరించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ని కోరినట్లు తెలిపారు. అందుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు.పేద పిల్లల భవిష్యత్తుపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 11 వేల కోట్లను మంజూరు చేసిందన్నారు.55 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కో స్కూల్‌కు 200 కోట్లు చొప్పు పరిపాలన అనుమతులను మంజూరు చేసిందన్నారు.ఫేజ్ 1లో తన పార్లమెంట్ పరిధిలో నాలుగు నుండి ఐదు పాఠశాలలు మంజూరు రావడం జరిగిందని పేర్కొన్నారు.

# రబీలో ప్రతి పంటకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలి

## మంత్రులతో సమీక్షా సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నమస్తే హైదరాబాద్ : :రబీ సాగులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా ఉండేలా ప్రతి పంటకు సాగునీరు అందేవిధంగా ప్రత్యేక చొరవ చూపాలని రాష్ట్ర మంత్రులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరారు. సోమవారం హైదరాబాద్ లోని మంత్రుల క్వార్టర్స్ లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పంటల పరిస్థితిపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సహచర ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,రేవూరి ప్రకాశ్ రెడ్డి,గండ్ర సత్యనారాయణ రావు,హనుమండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రబీలో పంటలు పండే ప్రతి పంటను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని నీటిపారుదల అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే హరీష్ రావు





నమస్తే హైదరాబాద్ : :వరంగల్‌లో బీఆర్ఎస్ బహిరంగ సభ ఏర్పాట్లను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పరిశీలించారు.ఏప్రిల్ 27న జరగనున్న బీఆర్ఎస్ బహిరంగ సభ కోసం వరంగల్‌లో మాజీ మంత్రి హరీష్ రావు సోమవారం ఉనికిచెర్ల,బట్టుపల్లి ప్రాంతాల్లోని సభా వేదిక స్థలాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు.అనంతరం సభ ఏర్పాట్లపై పార్టీ నేతలతో చర్చించి అవసరమైన మార్పులు, సూచనలను చేశారు.భారీ సంఖ్యలో ప్రజలు హాజరవనున్న నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లు సమగ్రంగా ఉండేలా చూడాలని ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులకు,పార్టీ శ్రేణులకు హరీష్ రావు సూచించారు.

# నా భర్తను ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించారు

- కన్న కొడుకు జాడ తెలియనివ్వడం లేదు
- నన్ను ఇంటి నుండి గెంటేశారు
- కోడలు నుండి రక్షణ కల్పించి,నాకు న్యాయం చేయండి
- కలెక్టర్ కార్యాలయం మెట్లు ఎక్కి ప్రాధేయ పడిన వృద్ధురాలు



నమస్తే హైదరాబాద్ : :నా భర్తను తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురిచేసి ఆత్మహత్య చేసుకుని చనిపోయే విధంగా ప్రేరేపించారు. దాదాపుగా 15 సంవత్సరాలు అవుతుంది.నా కొడుకు ధనయకుల వెంకటేశ్వర్లు ఎక్కడున్నాడో చెప్పడం లేదు.నా భర్త నేను కష్టపడి సంపాదించిన 14 ఎకరాల వ్యవసాయ భూమిని నా కోడలు మోసపూరితంగా పట్టా చేయించుకుంది.నన్ను అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టింది.నాకు న్యాయం చేయండి అంటూ ఓ వృద్ధురాలు సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం మెట్ల ఎక్కింది. వివరాల్లోకి వెళ్తే వరంగల్ జిల్లా గీసుకొండ మండలం అనంతారం గ్రామానికి చెందిన దనయకుల చంచం అనే వృద్ధురాలు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ ముందు తన గోడు వెల్లబోసుకుంది.తన కోడలు ప్రభావతి ఆమె తండ్రి,అన్నదమ్ముల మానసిక ఒత్తిడి వల్ల నా భర్త హనుమంతరావు ఆత్మహత్య చేసుకుని చనిపోవడం జరిగిందని,ఆ సమయంలో వీరి మీద సుబేదారి పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదు చేయడం జరిగిందని,నా భర్త చనిపోయిన ఆవేదనలో ఉన్న నన్ను ఒత్తిడి చేసి ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వకుండా కేసు ఉపసంహరించుకోవాలని నాపై ఒత్తిడి తెచ్చి నన్ను నమ్మించి నా భర్త పేరు మీద ఉన్న రెండు ఎకరాల 10 గుంటల స్థలం,రెండు ఇల్లులను అక్రమంగా తీసుకుందని,దాదాపుగా 15 సంవత్సరాల క్రితం ఇంటి నుండి వెళ్లిన నా కొడుకు ఇప్పటి వరకు ప్రభావతి కుటుంబ సభ్యులు ఎక్కడ దాచారో కూడా తెలియదని నేను నా భర్త కష్టపడి సంపాదించిన 14 ఎకరాల భూమిని నా కోడలు,నా మనవడు వారి కుటుంబ సభ్యులు అండదండలతో మోసపూరితంగా పట్టా చేయించుకున్నారని చెంచమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.అనంతారంలోని ప్రస్తుతం తాను ఉంటున్న ఇంటి నుండి తనను గెంటివేసి తన ఇంటిలో ఉన్న సామాన్లు అన్ని లాక్కొని నన్ను ఇంట్లోనికి రానివ్వకుండా తాళం వేసుకొని ఇంట్లో అడుగుపెడితే చంపేస్తానని బెదిరిస్తూ పైగా లేనిపోని నిందలు తన మీదనే వేస్తూ వారు పెట్టే బాధలు భరించలేక ప్రస్తుతం హనుమకొండలో నివాసం ఉంటున్న తన కూతురు ఇంట్లో తలదాచుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు.నా కోడలు వారి పుట్టింటి వారి సమక్షంలో నా మనవరాలు పెళ్లి కూడా చేశారని నన్ను పెళ్లికి పిలవకుండా నా చుట్టాలు అందరి ముందు నన్ను అవమానపరిచి తీవ్ర మనస్థాపానికి గురి చేసిందన్నారు.ఇప్పటికైనా భర్తను కోల్పోయి,నా కొడుకును ఎక్కడ దాచారో చెప్పకుండా నేను ఉన్న ఊర్లోనే నన్ను ఉండనివ్వకుండా మనోవేదనకు గురి చేస్తూ నా భర్త లాగానే నన్ను కూడా ఆత్మహత్యకు ప్రేరేపిస్తున్నారని వారు చేసే వేధింపులకి నాకు కూడా ఆత్మహత్య చేసుకోవాలని ఉందని చెంచమ్మ అన్నారు.నా కోడలితోపాటు నా కోడలి కుటుంబ సభ్యులైనన కోడలి తండ్రి,ఆమె అన్నదమ్ములు మరికొందరితో కలసి నన్ను మానసిక ఒత్తిడికి గురి చేయడమే కాకుండా వారితో నాకు ప్రాణహాని కూడా ఉందని జిల్లా కలెక్టర్,ఆర్డీవోలకు వృద్ధురాలు విన్నవించుకున్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 11-03-25 (4).pmd 8 3/10/2025, 11:42 PM